ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, ఫిబ్రవరి 17, 2026


# ఉమ్మడి జిల్లాలో రసవత్తర సమీకరణాలు

- నగర మేయర్ ఉమారాణి ముదిరాజ్
- మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి ముదిరాజ్
- నూతనంగా కొలువు దీరిన మహిళ మణులు




కామారెడ్డి డెస్క్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో నగర మేయర్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇద్దరు మహిళ మణులు కొలువుదీరడం జరిగింది. వీరిద్దరూ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నారు.

**కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్..!**

విజయాలు ప్రకటించిన పిదప ప్రధాన పార్టీ అయినటువంటి వారిని సైతం రాజకీయ సమీకరణాలకు అంతుచికకుండా ఎవరికి వారే రాజకీయ చక్రం పావులు కదిపినప్పటికీ కామారెడ్డిలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన పిదప కాంగ్రెస్ పార్టీ లో చేయడం వలన అధికార పీఠం దక్కింది. అటు నిజామాబాద్ లో సైతం నగర మేయర్ గా పలు పార్టీలు పలు రకాలుగా వ్యాసప్రాయాసాలకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అధికార పీఠం

- మిగతా 2లో..



# ఎమ్మెల్యే కేవీఆర్ అవినీతిలో కింగ్

## ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ



ప్రజా జ్యోతి కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 16

ఎమ్మెల్యే కె.వి.ఆర్ అవినీతిలో కింగ్ అని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నూతన చైర్మన్ ఇప్ప పుష్ప రాణి శ్రీనివాస్ తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ లోకల్ నాయకుల సూచన మేరకే కలిశామని తెలియజేశారు. కామారెడ్డి పట్టణ ప్రత్యేక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.300 కోట్ల ప్రత్యేక నిధుల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో నీళ్ల కొరత చాలా ఉంది, నీటి కొ కొరత తీర్చడానికి తీర్చడానికి గోదావరి గోదావరి జలాల నుండి10 ఎం ఎల్ డి తీసుకువస్తామని దానితో మార్చి

- మిగతా 2లో..



# ప్రజలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 16 (ప్రజా జ్యోతి): నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతత దృష్ట్యా పలు ఆంక్షలు, మార్గదర్శకాలను అమల్లోకి తీసుకొచ్చినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ వెల్లడించారు.

- మిగతా 2లో..



# ఉమ్మడి జిల్లాలో రసవత్తర సమీకరణాలు

చేజిక్కించుకోవడం జరిగింది.కామారెడ్డి లో రసవత్తరంగ మలుపు తిరిగిన చైర్పర్సన్ ఎన్నిక మున్సిపల్ ఎన్నికల ఫలితాల ప్రకారం, కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్గా నూతనంగా ఇప్పుల ఉమారాణి కొలువుదీరారు.
?ఈ ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటీలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఆసక్తికరమైన రాజకీయ సమీకరణలు చోటుచేసుకున్నాయి.
?చైర్పర్సన్ ఉమారాణి 38వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెనువెంటనే కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన ఉమారాణి మున్సిపల్ చైర్ పర్సన్ గా అధికారపీఠం చేజిక్కించుకోవడం జరిగింది.?వైస్ చైర్పర్సన్ కాసర్ల గోదావరి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికల కావడం జరిగింది. రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, కామారెడ్డిలో మాత్రం ఈ రెండు పార్టీలు కలిసి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నాయి.
?కామారెడ్డి మున్సిపాలిటీలోని మొత్తం 49 వార్డులలో కాంగ్రెస్ 19, బీజేపీ 16, బీఆర్ఎస్ 11 స్థానాలు గెలవగా, ముగ్గురు స్వతంత్రులు విజయం సాధించారు. ఇందులో ఎవరికి స్పష్టమైన మ్యాజిక్ ఫిగర్ లేకుండా ఉన్న సమయంలో స్వతంత్ర అభ్యర్థికి దక్కిన అరుదైన గుర్తింపు చైర్ పర్సన్ గా గుర్తింపు రావడం రాజకీయ సమీకరణాలే కారణమని చెప్పవచ్చు.

నిజామాబాద్ మేయర్..!

నిజామాబాద్ నగరపాలక సంస్థ మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది.
?తాజా ఎన్నికల ఫలితాల తర్వాత జరిగిన పరిణామాల్లో, ఎం.ఐ.ఎం పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉమారాణి నిజామాబాద్ నగర మేయర్గా ఎన్నికయ్యారు.?మేయర్ ఉమారాణి (కాంగ్రెస్) పార్టీకి చెందినవారు.
?డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ ఎంఐఎం పార్టీ అభ్యర్థి.ఈ ఎన్నికల్లో బిజెపి 28 సీట్లు అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో కాంగ్రెస్ 17 మరియు ఎం.ఐ.ఎం 14 కలిసి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాయి. ఏది ఏమైనా అప్పటికి ఉమ్మడి జిల్లాలు ఎంతో అనుబంధంగా కలిసి ఉన్న జిల్లాలలో అధికార పీఠం చేజిక్కించుకున్న మహిళా మణులు ఒకే వర్గానికి చెందినవారు కావడం విశేషం.

## ఎమ్మెల్యే కేవీఆర్ అవినీతిలో కింగ్

నాటికి తీరనున్న తాగునీటి కష్టాలుత్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని, వచ్చే నెలలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు.అలాగే, వీధి వ్యాపారులకు సరైన ఉపాధి చూపిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని మానవీయ కోణంలో స్పందించారు. ??స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఎమ్మెల్యే మాటిమాటికి అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. నిజానికి ఆయనే అవినీతి కింగ్. రైతులు డిగ్రీ కళాశాల కోసం సేకరించిన భూములను అరోరా కళాశాలకు అప్పజెప్పిన చరిత్ర ఆయనది. ఆ భూమి పై కాలేజీ వాళ్ళు నేడు రూ.18 కోట్లు అప్పు చేశారు.. ఇది అవినీతి కాదా?" అని ప్రశ్నించారు.?తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, 45 ఏళ్లలో తనపై ఒక్క చిన్న కేసు కూడా లేదని గుర్తు చేశారు.గతంలో కేవీఆర్ కు రాజకీయ జన్మనిచ్చింది తానేనని, ఆయనకు ఎమ్మెల్సీ బి-ఫారం ఇస్తే టికెట్ అమ్ముకుని పారిపోయారని ఎద్దేవా చేశారు. ఆకాశం మీద ఉమ్మితే అది మన మొహం మీదే పడుతుందని ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు.?పాలకవర్గానికి హెచ్చరిక
?కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలు హర్షించేలా పనిచేయాలని, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని షబ్బీర్ అలీ హెచ్చరించారు. తనకు మంచి పేరు తెచ్చేలా, పారదర్శకమైన పాలన అందించాలని నూతన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు.

## ప్రజలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 16 నుండి ఫిబ్రవరి 28, 2026 వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

విగ్రహాల ప్రతిష్టాపనపై నియంత్రణ

జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, పార్కులు, రోడ్డు ఐలాండ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా విగ్రహాల ప్రతిష్టాపన చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి.

శబ్ద కాలుష్య నియంత్రణ

అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్ల వినియోగం పూర్తిగా నిషేధం. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డీజేలు వినియోగించరాదు. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాంతాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్కి మించిన శబ్దం అనుమతించబడదు. పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

ఊరేగింపులు, సభల నిర్వహణ

బహిరంగ సభలు, ఊరేగింపుల్లో పరిమితికి మించిన శబ్దం చేసే సౌండ్ సిస్టమ్లు నిషేధం.
500 మందితో కూడిన సమావేశాలకు సంబంధిత అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ అనుమతి అవసరం.
500 మందికి పైగా హాజరయ్యే కార్యక్రమాలకు 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి.

సార్వజనిక ప్రదేశాల్లో భద్రత

మాల్స్, సినిమా థియేటర్లు, హోటళ్లు, ఎగ్జిబిషన్లు, వ్యాపార కేంద్రాల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ప్రజలు క్యూ విధానాన్ని అనుసరించాలి.

డ్రోన్ల వినియోగంపై ఆంక్షలు

డ్రోన్ల వినియోగం వల్ల భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, డ్రోన్ ఉపయోగించాలనుకునే వారు సంబంధిత ప్రభుత్వ శాఖలు, పోలీస్, ఏవియేషన్ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందాలి.

నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై అప్రమత్తత

ఉపాధి పేరుతో మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇల్లు అద్దెకు ఇచ్చే ముందు వారి వివరాలను సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

"ఏ" సర్టిఫికేట్ సినిమాల వీక్షణ

"ఎ" సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు వీక్షించకుండా థియేటర్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలి.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవ నిషేధం

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధించబడింది. ఇది ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించడమే కాకుండా మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు.

ముఖ్య గమనిక

పై నిబంధనలను అతిక్రమించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో అమల్లో ఉంటాయి.
ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి నగర శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

### కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్లకు శిక్షణ తరగతులు

ధర్పల్లి :ఫిబ్రవరి/16 (ప్రజా జ్యోతి)

ధర్పల్లి మండల నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లకు వారి విధులు నిధులు గ్రామపంచాయతీ బాధ్యతలపై శిక్షణా తరగతులు మొదటి విడత 17వ తేదీ రెండో నెలలో ప్రారంభమై 21 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు రెండో విడత 24 రెండో నెల 28వ తారీకు వరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు శిక్షణ కాలంలో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించబడుతుందని ఆయనను తెలిపారు

### సేమ్ నెంబర్ తో హైదరాబాదులో వెహికల్ నడుపుతున్నారు




బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

నా యొక్క ద్విచక్ర వాహనం సంబంధించిన సేమ్ నెంబర్తో హైదరాబాద్లో మరొక వ్యక్తి వెహికల్ నడుస్తున్నారని నా ద్విచక్ర వాహనంకు సంబంధించిన నంబరు హైదరాబాదులో వ్యక్తి నడుస్తున్న నంబర్ ఒకటిగా ఉన్నాయని ఈ విషయం రుద్రూర్ పోలీస్ స్టేషన్కు గత రెండు నెలల క్రితం వెళ్లి ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లడం జరిగిందని , దీని మీద చర్యలు తీసుకోవాలని అక్బర్ నగర్ గ్రామానికి చెందిన వ్యక్తి తెలిపారు.

### వెలగని సెంట్రల్ లైట్ అంధకారంలో రాకస్పేట్

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రకాస్ పేట్ లో ఉన్న బస్టాండ్ ప్రాంగణం అందాకారంలో ఉంది సెంట్రల్ లైటు వెలగడం లేదని గత కొద్ది రోజుల నుంచి సెంట్రల్ లైటు వెలగకపోవడం వల్ల ఈ ప్రాంతం అంధకారంగా ఉంటుందని ఇక్కడే లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి తో పాటు జనరల్ ఆసుపత్రి ఉందని అనేకమంది చికిత్స కోసం వస్తూ ఉంటారని అదేవిధంగా ప్రజలు ప్రయాణికులు తిరుగుతుంటారని అందాకారముందని ఇప్పటికైనా సెంట్రల్ లైట్లు వెలిగే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### రైస్ మిల్ల నిర్వాహకుల నిర్లక్ష్యం మహిళకు తీవ్ర గాయాలు

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణి మొగులమ్మ పోతంగల్ మండల కేంద్రంలో ఓ రైస్ మిల్లులో కిషన్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు లో పనిచేస్తుంది. మిషన్ సమీపంలో ఊడుస్తుండగా ఒకేసారి మిషన్ లో పడి తీవ్ర గాయాలు పాలైంది ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని ప్రజలు చెబుతున్నారు. ఈ సందర్భంగా కోటగిరి ఎస్సై సునీల్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణి మొగులమ్మ, భర్త: సాయిలు, వయస్సు:40 సంవత్సరాలు,కులం: మాదిగ అనే ఆమె పోతంగల్ గ్రామంలోని కిషన్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో కూలి పని చేస్తుంది. 15.02.2026 నాడు ఉదయం 11 గంటలకు ఆమె రైస్ మిల్లు ఊడుస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె చీర రైస్ మిల్ మిషన్ బెల్ట్ కు చుట్టుకొని ఆమె బెల్ట్ మీద పడి మిషన్ లోకి వెళ్లింది. ఆమెకు రెండు కాళ్లకు, కుడి చేతికి గాయాలు అయ్యాయి అని దరఖాస్తు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని ఎస్ఐ సునీల్ అన్నారు.

# తండ్రి మరణం తెలియకుండానే కొడుకు మృతి

**రాజంపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఒకే వారంలో తండ్రి--కొడుకు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. తండ్రి మరణం కూడా తెలియకుండానే మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయిన కొడుకు మృతి చెందిన ఘటన స్థానికులను కలచివేసింది. ఫిబ్రవరి 5 గురువారం రోజున అనారోగ్యంతో బాధపడుతున్న జూకంటి సాయి రెడ్డిని ఆయన కుమారులు --- జూకంటి రాజిరెడ్డి, జూకంటి వెంకట్ రెడ్డి, జూకంటి కిరణ్ రెడ్డి --- నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. తండ్రి ఆరోగ్యం మెరుగుపడాలని కుటుంబ సభ్యులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 10 సోమవారం రోజున మూడవ కుమారుడు జూకంటి కిరణ్ రెడ్డి మతిస్థిమితం లేక అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. దీంతో కుటుంబ సభ్యులు నిజామాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 12 గురువారం ఉదయం సాయి రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తండ్రి మరణం కుటుంబాన్ని కలచివేసిన కొద్దిరోజుల్లోనే, ఫిబ్రవరి 14 శనివారం సాయంత్రం కిరణ్ రెడ్డి కూడా మృతి చెందినట్లు సమాచారం అందడంతో విషాదం మరింత ముదిరింది. వార్త తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ పెద్దలు నిజామాబాద్‌కు చేరుకుని మృతదేహాన్ని తమ గ్రామానికి చెందిన కిరణ్ రెడ్డి దేనని గుర్తించారు. అనంతరం మహాశివరాత్రి పర్వదినాన పోస్ట్‌మార్టం పూర్తి చేసి మృతదేహాన్ని





స్వగ్రామమైన రాజంపేటకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. కిరణ్ రెడ్డికి భార్యతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు --- ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. తండ్రి--కొడుకుల అనుబంధం ఒకే వారంలో ముగియడంతో ఆ కుటుంబం దుఃఖసంద్రంలో మునిగిపోయింది. చిన్నారుల పరిస్థితిని చూసి గ్రామస్తులు కదిలిపోయారు. ఈ ఘటన రాజంపేట మండల కేంద్రంలో తీవ్ర దిగ్భ్రాంతిని మిగిల్చింది.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై చిన్నారికి మూడు యూనిట్ల రక్తం అందజేత


## - మానవత్వాన్ని చాటిన రక్తదాతలు సంతోష్ రెడ్డి,రోహిత్,విక్రమ్
## - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 16. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి కళ్యాణికి గుండె ఆపరేషన్ నిమిత్తమై సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సామల సంతోష్ రెడ్డి, రోహిత్,విక్రమ్ లు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామల సంతోష్ రెడ్డి 47 వ సారి రక్తదానం చేయడమే కాకుండా తన తోటి



సాఫ్ట్వేర్ ఉద్యోగులను కూడా రక్తదానంలో భాగస్వాములుగా చేయడం చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు,రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తామని అన్నారు.



# త్రిలింగ రామేశ్వర ఆలయంలో ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన

## -అశేషంగా తరలివచ్చిన భక్త జనం
## -శివనామస్మరణంతో మార్మోగిన త్రిలింగేశ్వర రామాలయం

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎడ్లబండ్ల ప్రదర్శన ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ ఎడ్ల బండ్ల ప్రదర్శనలో తాండూర్ గ్రామానికి చెందిన నాలుగు ఎడ్లబండ్లు,16 ట్రాక్టర్లను రంగురంగులతో అలంకరించి,ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి త్రిలింగ రామేశ్వరుడికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. యువత కేరింతల నడుమ ఎడ్లబండ్ల ప్రదర్శన కన్నులపండువగా నిర్వహించారు. ప్రతి ఏటా మహాశివరాత్రిని సందర్బంగా ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలను ఆనవాయితీగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఎండ్లబండ్ల ప్రదర్శనను తిలకించేందుకు మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు ఆశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూరు గ్రామ సర్పంచ్ యాద గౌడ్,అక్కంపల్లి సర్పంచ్ వెంక గౌడ్,వెంకంపల్లి గ్రామా సర్పంచ్ చిలుకూరి జ్యోతి సురేందర్ రెడ్డి,మాటూరు గ్రామా సర్పంచ్ బెస్త భాగ్యశ్రీ సతీష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బింగేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు

## - అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం, ఊరేగింపు





**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 16 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు మండలంలోని ఇస్సన్న పల్లి గ్రామంలో గల శ్రీ బీంగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని నిర్వహించి, ఉత్సవ మూర్తులను ఊరేగించారు. సోమవారం రోజు స్వామివారి సన్నిధిలో అండదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులే కాకుండా, అధిక సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగౌడ్, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా పద్మ శ్రీకాంత్....




**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్‌గా మత్తమాల భాగ్యవతి ఎన్నికయ్యారు. ఇటీవల ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను ఎన్నికలు పూర్తి కాగా కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం సోమవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను అధికారులు చేపట్టారు. కాగా 10వ వార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ చైర్మన్ గా, 7వ వార్డు కౌన్సిలర్ మత్తమాల భాగ్యవతి వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధికారులు చైర్మన్, వైస్ చైర్మన్ లతో ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో నూతన పాలక వర్గం కొలువు దీరింది.



# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం.





## -పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని సుమారు వెయ్యిసంవత్సరాల చరిత్ర కలిగిన అతిపురాతన దేవాలయమైన తాండూర్ గ్రామంలోని త్రిలింగ రామేశ్వర ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయకమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రముఖ వేదపండితులు అభిలాష్ శర్మ,అరుణ్ శర్మ సమక్షంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వేడుకలను ఘనంగా జరిపించారు.ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.మహా శివరాత్రి సందర్భంగా అర్ధరాత్రి 12:00 లింగోద్భవ పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో పాల్గొని మహాశివుడికి అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్,వెంకంపల్లి గ్రామా సర్పంచ్ వెంకాగౌడ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ లైట్ ఏర్పాటు

## -సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్

**రామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలంలోని గొల్లపల్లి గ్రామ ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న నంది విగ్రహం సమీపంలో సోలార్ వీధి దీపాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
గ్రామ ప్రజల రాకపోకలకు కీలక కేంద్రంగా ఉన్న ఎక్స్‌రోడ్ ప్రాంతం రాత్రివేళల్లో చీకటిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన గ్రామ పంచాయతి సమస్య పరిష్కారానికి పర్యావరణహితమైన సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తూ ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదు ప్రజల భద్రత, సౌకర్యాలు కూడా ముఖ్యమే. రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ సోలార్ లైట్ ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో గ్రామంలోని ఇతర ముఖ్య ప్రాంతాల్లో కూడా ఇలాంటి లైట్లను ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.ఉప సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని అన్నారు.



ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డి మల్లేష్, జీర్ల సవిత రాజేశ్వర్, గొల్ల నవీన్, పాలక వర్గ సభ్యులు కారోబర్ సురేందర్,వాటర్ లక్ష్మీరాజ్యం, బొచ్చల రాజనర్సు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్‌కు ప్రజలు అభినందనలు తెలిపారు.

# గంగమ్మ తల్లికి బోనాలు చల్లని పందిరీ



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16**
బీబీపేట మండల కేంద్రంలో గంగపుత్ర సంఘ సభ్యుల ఆధ్వర్యంలో గంగమ్మ దేవతకు బోనాలు మరియు చల్లని పందిరీ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గంగ పుత్ర సంఘ సభ్యులు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని మరియు మండలం లోని ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గంగమ్మ దేవతకు బోనాలు చల్లని పందిరి చెల్లించామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గంగపుత్ర సంఘ కమిటీ సభ్యులు, మరియు సంఘ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముదేల్లి గ్రామంలో కోనేరులో ప్రత్యక్షమైన శివలింగం



**గాంధారి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలం ముదేల్లి గ్రామంలోని కోనేరులో మహాశివరాత్రి పర్వదినానికి ముందు రోజు ప్రత్యక్షమైన శివలింగ మహానందిని ముదేల్లి, నర్సాపూర్ గ్రామాల భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా వెలిసిన వైద్యానదేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరు గ్రామాల పెద్దలు కలిసి అన్న మహాప్రసాదం ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేశారు. శివలింగం ప్రత్యక్షమైనందుకు గ్రామస్తులు అపార సంతోషం వ్యక్తం చేశారు.ముదేల్లి గ్రామానికి చెందిన భక్తుడు వడ్డే చిన్నా సాయిలు తనవంతుగా రూ.21,000 విరాళంగా అందజేశారు. దేవస్థానం అభివృద్ధి కోసం పెద్దమనసుతో ముందుకు వచ్చిన వడ్డే చిన్నా సాయిలు కుటుంబ సభ్యులను గ్రామపెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.మహాశివరాత్రి సందర్భంగా కోనేరులో భక్తుల రద్దీ పెరిగి ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

# ధర్మారావుపేటలో ప్రభుత్వ పథకాలపై సమగ్ర దృష్టి

## ఇందిరమ్మ ఇండ్లు -మిషన్ భగీరథ పనులపై అధికారుల క్షేత్రస్థాయి తనిఖీ

## నాణ్యత, వేగం, పారదర్శకతపై ఎంపీడీవో సంతోష్ కుమార్ కఠిన ఆదేశాలు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**
సదాశివనగర్ మండలం, ధర్మారావుపేట: గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక సంక్షేమ పథకాల పురోగతిని ప్రత్యక్షంగా సమీక్షించేందుకు సదాశివనగర్ ఎంపీడీవో సంతోష్ కుమార్ విస్తృత పర్యటన చేపట్టారు. ముఖ్యంగా పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరియు గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకం పనులపై అధికారుల బృందం క్షేత్రస్థాయిలో సవివర తనిఖీలు నిర్వహించింది.

**.. ఇందిరమ్మ ఇండ్లు: నాణ్యతే ప్రాధాన్యం**
గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో స్వయంగా పరిశీలించారు.నిర్మాణ పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా?



లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లు నిర్దిష్ట గడువులో పూర్తవుతున్నాయా?నిర్మాణ సామగ్రి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందా?అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన చోట సాంకేతిక సహాయం అందించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా వేగవంతం చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.

**... మిషన్ భగీరథ: ప్రతి ఇంటికీ నిరంతర తాగునీరు**
అనంతరం గ్రామంలో అమలవుతున్న మిషన్ భగీరథ పథకం పనులను అధికారులు పరిశీలించారు.ఇంటింటికి నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా?పైపులైన్లలో లీకేజీలు లేదా సాంకేతిక లోపాలున్నాయా?
నీటి ఒత్తిడి సరైన స్థాయిలో ఉందా?అనే అంశాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామ ప్రజలకు అంతరాయం లేకుండా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**... గ్రామ అభివృద్ధిపై సర్పంచ్ ఉమర్ వివరణ**
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమర్ పాల్గొని గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులకు వివరించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. అధికారులు ఇచ్చిన సూచనలను వెంటనే అమలు చేస్తామని, గ్రామంలో సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు మెంబర్ కుమ్మరి బాలరాజు, పంచాయతీ సెక్రటరీ హనుమాన్లు, మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
.. గ్రామస్తుల హర్షం -- అభివృద్ధి దిశగా ధర్మారావుపేట
ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులు స్వయంగా గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమగ్ర పర్యవేక్షణ కొనసాగిస్తూ ధర్మారావుపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులు పేర్కొన్నారు.



# నమ్మించి గొంతు కోస్తున్న ఫ్యూజన్

-జనవరి 7న చేసిన ప్రజా సేకరణ నామ మాత్రమేనా
- ఫ్యూజన్ నిర్మాణ పనుల వెనక ఉన్నది ఎవరు
- పరిశ్రమ నిర్మాణాన్ని ఆపాలని పెద్దమల్లరెడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల ఆందోళన
- తహసిల్దార్ కి పరిశ్రమ వద్దని ఫిర్యాదు వినతి పత్రం




**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 16 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు పట్టణ శివార్లలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యూజన్ పరిశ్రమ నిర్మాణాన్ని జనవరి ఏడవ తారీఖున ప్రజా సేకరణలో 18 గ్రామ పంచాయతీ లు పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. 45 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి నుండి కలెక్టర్, పర్యావరణ శాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు రాకపోగా, ఫిబ్రవరి 16న ఫ్యూజన్ పరిశ్రమ నిర్మాణ పనులు యధాతథంగా సాగడం పట్ల



పెద్ద మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నుండి అనుమతులు వచ్చేవరకు పరిశ్రమ నిర్మాణం ఆపాలని గ్రామ సర్పంచ్ యాజమాన్యంతో మాట్లాడగా, నువ్వు ఎవరూ నీకేం హక్కు ఉంది అని మాట్లాడుతున్నావని దురుసుగా సమాధానం చెప్పారు. ప్రభుత్వ నుండి రెండు ఎకరాల్లో అనుమతులు పొందామని. ఎవరికి భయపడి నిర్మాణ పనులను ఆపేది లేదని యాజమాన్యం దురుసుగా మాట్లాడటం పట్ల సర్పంచు, గ్రామస్తులు దీని వెనుక ఉన్నది ఎవరు అని ప్రశ్నిస్తున్నారు. ఇంత వారించిన వినకపోవడంతో వెంటనే గ్రామస్తులతో కలిసి సర్పంచ్ తహసిల్దార్ కార్యాలయంలో సునీతా దేవికి పరిశ్రమ నిర్మాణం ఆపాలని ఫిర్యాదుతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

## అంగ రంగ వైభవంగా నగరేశ్వర స్వామి ఊరేగింపు




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16**
బీబీపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం రాత్రి 12.00 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. ఇట్టి కల్యాణ మహోత్సవంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు పుర ప్రముఖులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సోమవారం రోజున సాయంత్రం 5 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవను ఊరేగింపుగా ప్రధాన వీధుల గుండా బాజా భజంత్రీలతో మంగళ హారతులు ఇచ్చి అంగ రంగ వైభవంగా తీయడం జరిగింది. మరియు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయి,ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, కార్యదర్శి జోర్రిగల శ్రీనివాస్, కోశాధికారి రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఉప్పల సాయికుమార్, మరియు ఆర్య వైశ్య సంఘ సభ్యులు మహిళలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

## వైస్ చైర్మన్ కు స్వాగతం పలికిన కాలనీవాసులు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16**
సోమవారం కామారెడ్డి మున్సిపల్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం పూర్తికాగానే బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కలిసి నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారుగులాబీ రంగులు చల్లుతూ.. బ్యాండ్? మేళాల మధ్య నిజాంసాగర్ చౌరస్తావరకు ర్యాలీ చేపట్టారు. అక్కడి నుంచి ఎవరి వార్డుకు వారు తమ వాహనాల్లో ర్యాలీలు తీశారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి దేవునిపల్లి వరకు వైస్ ఛైర్?పర్సన్? కాసర్ల గోదావరి ర్యాలీగా బయలుదేరారు. దేవునిపల్లిలో ఆమెకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పలువురు వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాసర్ల గోదావరి మాట్లాడుతూ.. తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో రెండోసారి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గత




ఐదేళ్లలో వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశరాఉ. వచ్చే ఐదేళ్లు కూడా వార్డులో మరింత అభివృద్ధి చేపడతామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో 12వ వార్డును ఆదర్శంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.

## సమస్యల పరిష్కారంలో ముందంజ

- బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివ రాములు
- సొంత నిధులతో తాగునీటి సమస్య కు చెక్



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 16 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, 2వ వార్డ్ మెంబర్ అయిన ఈర్ల శివరాములు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాలేదనో, మంజూరు అయినాక పని చేస్తాను అని కాకుండా,తన వార్డులో ఉన్న ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యను పరిష్కరించడానికి... తన సొంత డబ్బుతో కొత్త మోటారును బిగించి తాగునీటి సమస్యకు చెక్ పెట్టి రెండవ వార్డ్ ప్రజల మనసును గెలుచుకున్నాడు. ఇదే కాకుండా వార్డులో ఇంకా ఏ ఇతర సమస్యలు ఉన్నా కూడా పరిష్కరించడంలో వెనకడుగు వేసేది లేదని తెలిపాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రాములు,ఉప సర్పంచ్ రాజమణి, వార్డు మెంబర్లు, కారబర్ వెంకట్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్‌ను పరామర్శించిన పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 16 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ నగరంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోలీస్ కానిస్టేబుల్‌ను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ సోమవారం పరామర్శించారు.
జిల్లా పాస్‌పోర్ట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నెం.1921 ఎన్. గంగా ప్రసాద్ 15-02-2026 న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, వెంటనే అతనిని అత్యవసర చికిత్స నిమిత్తం మెడికవర్ హాస్పిటల్ లో చేర్పించారు. ప్రస్తుతం అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.
పోలీస్ కమిషనర్ ఆసుపత్రికి చేరుకుని గంగా ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అతనికి అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని వైద్య బృందానికి సూచించారు. అలాగే బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. చికిత్సకు సంబంధించిన అన్ని విధాల సహాయ సహకారాలు పోలీస్ శాఖ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రశాంత్ (పల్మనాలజిస్ట్), డాక్టర్ మణిదీప్ రెడ్డి (ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ వను (అనస్తీషియా నిపుణుడు) చికిత్స వివరాలను కమిషనర్‌కు తెలియజేశారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్పై సంతోష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.
గాయపడిన సిబ్బందికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి

నిజామాబాద్ రూరల్; ఫిబ్రవరి, 16 (ప్రజా జ్యోతి)
తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న పీజీ మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఐదవ రోజు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి.
ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులతో పాటు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఐఎంబీఏ (తొమ్మిదవ సెమిస్టర్) పరీక్షలు క్రమబద్ధంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.పరీక్షలు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల--నిజామాబాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల--బోధన్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల--కామారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల--ఆర్మూర్, ఎస్.ఆర్.కే. ప్రభుత్వ డిగ్రీ కళాశాల--బాన్సువాడ, యూనివర్సిటీ కళాశాల మెయిన్ క్యాంపస్, యూనివర్సిటీ కళాశాల సౌత్ క్యాంపస్--భిక్కనూర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కేంద్రాలలో నిర్వహించబడ్డాయి.సోమవారం మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 1,275 మంది విద్యార్థులు నమోదు కాగా, 1,210 మంది హాజరయ్యారు. 65 మంది గైర్హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని, అన్ని కేంద్రాల్లో పర్యవేక్షణ కట్టుదిట్టంగా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## వర్సిటీలో ప్రశాంతంగా కొనసాగుతున్న బీటెక్ మొదటి సెమిస్టరు పరీక్షలు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 16 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో బీటెక్ మొదటి సెమిస్టరు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి.
సోమవారం నిర్వహించిన పరీక్షలకు మొత్తం 71 మంది విద్యార్థులు నమోదు కాగా, అందరూ 71 మంది హాజరైనట్లు అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్ తెలిపారు.
పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మున్సిపల్ ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ లఎన్నిక





## చైర్ పర్సన్ గా గౌనె లహరి రఘు, వైస్ ఛైర్మెన్ గా కాటిపల్లి వెంకట్ రెడ్డి, వీఫ్ జరిచేసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ లు ప్రధాన ప్రతిపక్షం హోదాలో బిజెపి పార్టీ

ఆర్మూర్,పిబ్రవరి 16(ప్రజాజ్యోతి)

ఆర్మూర్ మున్సిపల్ చైర్మెన్ పదవి అలాగే వైస్ చైర్మెన్ పదవులను కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో వేసుకుంది ఉదయం 11 గంటలకు కౌన్సిలర్లు క్యాంపు నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి మినీ బస్సులో 19 మంది చేరుకున్నారు. కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, పిసిసి ప్రతినిధి ఏ బి చిన్న, మున్సిపల్ గేటు ముందు కౌన్సిలర్ కు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి మీటింగ్ హాల్లోకి పంపించారు. మున్సిపల్ హాల్లో ప్రమాణ స్వీకారం ఏర్పాట్లు చేసి ముందుగా ఎన్నికల అధికారిగా అదనపు కలెక్టర్ అభి గ్యాన్, ఆల్ఫాబెటిక్ ప్రకారం గెలుపొందిన కౌన్సిలర్ చేత రాజ్యాంగ ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన తర్వాత చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ అభ్యర్థిగా 15 వార్డ్ బీసీ సామజిక వర్గానికి చెందిన మహిళ అభ్యర్థి గౌనె లహరి రఘు,కు కాంగ్రెస్ అధిష్టానం ఆమె పేరును శిల్డ్ కవర్ లో ప్రతిపాదించి పంపించారు. వైస్ చైర్మన్ గా కాటిపల్లి వెంకటరెడ్డి, పేరును కూడా క్యాంప్ లోనే ఎన్నుకోగా మున్సిపల్ హాల్లో వీరి పేర్లను కౌన్సిలర్లు .ప్రతిపాదించగా ఎన్నికల అధికారి వీరిని అధికారికంగా అనౌన్స్ చేసి బాధ్యతలు అప్పగించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తో పాటు ఎన్నికల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొద్దిసేపు చిర్రు బుర్రైన కౌన్సిలర్లు

చైర్మన్ వైస్ చైర్మన్ పేర్లను మాకు తెలియకుండానే అనౌన్స్ చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్లు కొద్దిసేపు బయటికి వచ్చి విషయాన్ని మీడియాకు చెప్పే ప్రయత్నం చేశారు. ఏం జరిగిందో మాకు ఇంతవరకు తెలియదని కాంగ్రెస్ కౌన్సిలర్లు.



ఆవేదన వ్యక్తపరిచారు.మేము అనుకున్నది ఒకటి జరిగింది ఒకటి అని ఆవేదన చెందారు. అలా జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ పరంగా విధేయత చూపుతామని విప్ ను ధిక్కరించమని తెలిపారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ గెలిచామని అన్నారు.

కౌన్సిలర్లను కష్టపడి గెలిపించుకున్న- వినయ్ రెడ్డి

ఆర్మూర్ ఆర్మూర్ మున్సిపాలిటీ ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పట్టుదలతో మున్సిపల్ ఎన్నికల్లో రాత్రి పగలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించుకున్న పొద్దుటూరి వినయ్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి గిఫ్టుగా ఇచ్చారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన ధైర్యంగా నిలబడి సహనం వహించి ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించి ఈరోజు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సభ్యులను గెలిపించి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ స్థానాలను సునాయసంగా దక్కించుకున్నారు. కష్టపడ్డ దానికి ఫలితం ఆర్మూర్ ప్రజలు చూపారని అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, తెలిపారు,

## రాజన్న గండి శివాలయంలో కువైట్ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

**ఇందల్వాయి, ఫిబ్రవరి 16,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా కొండలలో నెలకొన్న స్వయంభు రాజన్న గండి శివాలయం లో ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇందల్ వాయి కువైట్ సంగం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సోమవారం ఉదయం శివుని కి భక్తి శ్రద్దలతో ఉపవాసలు ఉన్న భక్తులకు మరియు గ్రామ ప్రజలకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించారు ఇట్టి మహా అన్నదాన కార్యక్రమానికి సుమారు 2500 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన ఇందల్వాయి కువైట్ సంఘం సభ్యులకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందల్వాయి గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారాం మరియు ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన కల్వరాల్ రఘుపతి రెడ్డి. బంగ్లా నర్సింగ్ రావు. మోచ్చె సతీష్ బ్రాండ్. తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు ఉపసర్పంచ్ ల తోపాటు దేవ లచ్చ రెడ్డి. గౌంగ సాయిలు. బేతాళ సాయిలు. యామాద్రి గంగారం. సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు






## సాటాపూర్ లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**రెంజల్, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ నాగేశ్వరాలయ శివ మందిర్ లో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో అన్నదానం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం లో పాల్గొని భగవంతుని ఆశీర్వాదలు తీసుకోవడం జరిగింది.ఇట్టి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రహరీ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఆలయ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ లక్ష్మి నర్సయ్య గౌడ్ ని గ్రామ యువత శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో అర్జున్, నరేష్,చింటూ, రవి, ప్రసాద్, గణేష్, సాయిలు, గోపి తదితరులు ఉన్నారు...

## కమ్మర్ పల్లి విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక



**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా స్థాయి సీఎం కప్ బేస్‌బాల్ ఎంపికల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమ్మర్ పల్లి విద్యార్థి ఏ. గణతేజ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు.ఈ నెల 14న ఆర్మూరులోని మినీ స్టేడియం వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల్లో అతడు ప్రతిభ చాటుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడని. ఉపాధ్యాయుడు పిడి వేముల నాగభూషణ్ తెలిపారు,రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఈ నెల 10 నుండి 20వ తేదీ వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇందూర్ స్టేడియం క్రీడా సముదాయంలో నిర్వహించనున్నారు.ఈ పోటీల్లో పాల్గొనడానికి గణతేజ ఈరోజు హైదరాబాద్‌కు బయలుదేరినట్లు తెలిపారు.

విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, సర్పంచ్ కొత్తపల్లి హారిక,,ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,యువకులు, ఉపాధ్యాయ బృందం మరియు సీఎం కప్ మండల సీనియర్ ప్లేయర్ రాహుల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి బర్త్డే



**ధర్పల్లి :ఫిబ్రవరి /16 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ల జన్మదినం సందర్భంగా ఉదయం 9:30 గం లకు ధర్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల యందు కేకును కట్ చేసి విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసి ఘనంగా వారిద్దరి జన్మదిన వేడుకలు జరపడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ప్రతి ఒక్కరూ ఈ వేడుకలో పాలుగొని విజయవంతం చేయవలసిందిగా ధర్పల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ తెలిపారు

# శ్రీలొంక రామలింగేశ్వర అన్నసత్రానికి రూ.10 వేలు విరాళం

## సర్పంచ్ గాండ్ల నవనీత సతీష్‌కు ఘన సన్మానం

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 16 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని కుర్దుల్‌పేట్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ గాండ్ల నవనీత సతీష్ శ్రీలొంక రామలింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న అన్నసత్రానికి తన వంతుగా రూ.10,000 విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం ఆమెను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సంవత్సరం నుండి లొంక ఆలయంలో మూడు రోజుల పాటు అన్నసత్రం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. మహాశివరాత్రి వేడుకల నేపథ్యంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో, వారికి సౌకర్యవంతంగా అన్నప్రసాదం అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆదివారం, సోమవారం రెండు రోజులలోనే సుమారు 40 క్వింటాళ్ల బియ్యంతో అన్నప్రసాదం సిద్ధం చేసి వేలాది మంది భక్తులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు నీరు, కూర్చునే సదుపాయం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు.



ఈ కార్యక్రమంలో బాడాల సంతోష్, చాకలి నాగేష్, బోయిడి ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు గ్రామస్తులు మరింతగా సహకరించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

# బోధన్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా.

## అనూహ్య పరిణామాల నడుమ చైర్మన్‌గా తూము పద్మవతి ఎన్నిక.



**బోధన్ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. బోధన్ మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్మన్ ఎన్నిక సందర్భంగా అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. మున్సిపల్ చైర్మన్‌గా తూము పద్మవతి ఎన్నికయ్యారు. కాంగ్రెస్, ఎంఐఎం, స్వతంత్రులు, ఎక్స్‌ఆఫిషియో సభ్యులు కలిపి మొత్తం 31 మంది మద్దతు లభించింది. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎంఐఎం కౌన్సిలర్ మీర్





ఇలియాజ్ అలీ ఎన్నికయ్యారు. చివరి నిమిషంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తీసుకున్న కీలక నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. చైర్మన్ అభ్యర్థిగా ఉన్న శరత్ రెడ్డి స్థానంలో ఆయన సతీమణి పద్మ శరత్ రెడ్డిని బరిలోకి దింపడంతో పరిస్థితి ఒక్కసారిగా మారింది. ఫలితంగా చైర్మన్ పదవి పద్మవతి వశమైంది.

గతంలోనూ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన తూము పద్మవతికి మరోసారి అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనరల్ కోటాలో బీసీ వర్గానికి చైర్మన్ పదవి కేటాయించినట్లు ప్రకటించింది. ఈ విజయం ద్వారా బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ బలాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# కెసిఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలి

## మాజీ ఎంపీపీ రమేష్ నాయక్. బి. ఆర్. ఎస్ . రాష్ట్ర నాయకులు పాశంకుమార్ పిలుపు.

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 16**

ఇందల్వాయి మండల కేంద్రంల తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఇందల్వాయి మాజీ ఎంపీపీ రమేష్ నాయక్. బి. ఆర్. ఎస్. రాష్ట్ర నాయకులు. పాశం కుమార్ బి. ఆర్ .ఎస్. మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి గంగా దాస్ ఇందల్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అల్పెరుగని పోరాటం చేసిన కేసీఆర్ గారి జన్మదిన ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో సుదీర్ఘంగా 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి కెసిఆర్ అని వారు ఈ సందర్భంగా కేసీఆర్ చేసిన త్యాగాలను గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పైన కావస్తున్న ఎన్నికల హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం వారు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. పొద్దుగాల లేతనే ముఖ్యమంత్రి సీఎం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద నిందలు అబండాలు వేస్తూ పబ్బం గడుపుతున్నారని వారు ఎదవ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు విలేకరుల సమావేశంలో చందనంపల్లి సర్పంచ్ ఆ రేటు రఘు మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



## సహకార సంఘం వద్ద రైతులు ఆందోళన

### రుద్రూరు సహకార సంఘం సెక్రటరీ నిలదీసిన రైతులు





**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సెక్రటరీ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సింగిల్ విండో పరిధిలో యూరియా పంపిణీ చేయడంలో సహకార సంఘ సిబ్బంది కొందరు రైతులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి పంపిణీ చేస్తున్నారని ఆదివారం రైతులు ఆందోళన చేశారు. శనివారం మధ్యాహ్నం విండోకు యూరియా వస్తే ఆదివారం పండుగ రోజు సైట్ ఓపెన్ చేసి కొందరికి పంపిణీ చేసే ప్రయత్నం చేశారని రైతులు కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారి వచ్చి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను శాంతింపచేశారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా మోసరా మండలం గోవూరు గ్రామ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి యూరియా కోసం సొసైటీ కి వెళ్తే యూరియా దొరకడం లేదని ప్రవేటు ఫర్టిలైజర్ షాపు వద్దకు వెళ్తే అక్కడ కూడా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజుల నుంచి యూరియా కోసం చెప్పులు అరిగేలా తిరిగిన యూరియా దొరకడం లేదని అన్నారు. ఆన్లైన్ సిస్టం తీసివేయలని ,యాప్ సిస్టం వెంటనే తొలగించాలని దీనివల్ల తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని రైతులు తెలిపారు. చాలాసేపటి వరకు రైతులు రాస్తారోకో, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు .ట్రాఫిక్ అంతరం ఏర్పడింది. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి సముదాయించడంతో, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈ రాస్తారోకో, ఆందోళన కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

## పొతంగల్ మంజీరా చుట్టుపక్క మంజీరా గ్రామాల వాగులు నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా

కొడిచర్ల సిర్పూర్ మంజీర శివారు ప్రాంతం నుంచి మహారాష్ట్ర వాసులు ఇసుక మాఫియాధాలు జోరుగా ఇసుకను మహారాష్ట్రకు తరలింపు చుట్టుపక్క మంజీరా గ్రామ సరిహద్దు ప్రాంతాలలో జోరుగా ఇసుక అక్రమ రవాణా ప్రస్తుతం కొనసాగుతుందని జనం టాక్

పోతంగల్ కు ఆనుకుని ఉన్న గ్రామాల మంజీర సరిహద్దు ప్రాంతం నుంచి జోరుగా ఇస్కాక్రమ రవాణా ప్రస్తుతం అనగా 11 రాత్రి సోమవారం కొనసాగుతుందని జనం టాక్